క్లుప్తంగా

కోదండరాంకు ఎమ్మెల్సీ ఇవ్వడం హర్షణీయం

గద్వాల అర్బన్: టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సేవలను గుర్తించి ప్రభుత్వం ఎమ్మెల్సీ ఇవ్వడం హర్షణీయమని టీజేఎస్ జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ కోదండరాం చట్టసభలో సబ్బండ ప్రజల సమస్యలను వినిపించే అవకాశం ఉందని, ఇది రాష్ట్రానికి ఎంతో మేలు అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని డ్యాం రోడ్డులో, నది అగ్రహారం మార్గంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఉంటుందని ఏడీఈ రమేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు గద్వాల పట్టణమంతా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వర కు మల్దకల్, మల్లెందొడ్డి, సాతర్ల, బిజ్వారం, కాకులావరం, బూడిదపాడు సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12గంటల నుంచి 3గంటల వరకు ధరూరు మండలంలోని ధరూరు, మన్నాపురం , గోన్‌పాడ్, వీరాపురం, బీరెల్లి, పూడూరు, జమ్మిచేడు సంబ్‌స్టేషన్‌కు విద్యుత్ అంతరాయం ఉంటుందని, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు గద్వాల మండలంలోని శెట్టి ఆత్మకూర్ ధరూరు మండలంలోని మార్లబీడు, అల్వాల్‌పాడు, నర్సందొడ్డి, ఉప్పేరు, ద్యాగదొడ్డి తదితర సబ్‌స్టేషన్ల కు విద్యుత్ సరాఫరా ఉండదన్నారు.

అలంపూర్: అలంపూర్ చౌరస్తాలోని సబ్ డివిజన్ విద్యుత్ శాఖ వారి ఆదేశాల మేరకు అలంపూర్ మున్సిపాలిటీ, వడ్డేపల్లి మండలం, అలంపూర్ టౌన్ విద్యుత్ సబ్‌స్టేషన్ల ఫీడర్లలో, మెయింటెన్స్ పనులకు సంబంధించి విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీ చిన్న సయ్యద్ మగ్బుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

అయిజ: మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మరమ్మతులు నిర్వహించేందుకు శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ గోవిందు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని భరత్‌నగర్, కొత్తబస్టాండ్, టీచర్స్ కాలనీ, సంతబజార్, తెలంగాణ చౌరస్తా, ఎస్సీ కాలనీ, కర్నూల్ రోడ్డు చౌరస్తా, ఉత్తనూరు చౌరస్తా పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. బీ తిమ్మాపూర్ శివారులోని పంటపొలలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ



అయిజ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉప్పల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యుత్ సంస్థలో ఆర్టిజన్‌గా పనిచేస్తున్న రంగారెడ్డి పదో తరగతి చదువుతున్న 51మంది విద్యార్థులకు ఎగ్జాం ప్యాడ్స్, జామెట్రీ బాక్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల సహకారం



మానవపాడు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 2009–10 సంవత్సరం పదో తరగతి పూర్వపు విద్యార్థులు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శివప్రసాద్, శ్రీనివాసులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



గద్వాల అర్బన్: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయని పలువురు నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గంజిపేట కాలనీలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన జీపీఎల్ క్రికెట్ టోర్నీ శుక్రవారంతో ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో శంకర్ కింగ్స్ వర్సెస్ బంగి సుదర్శన్ స్ట్రైకర్స్ జట్లు తలబడ్డాయి. శంకర్ కింగ్స్ జట్టు విన్నర్‌గా నిలువగా, బంగి సుదర్శన్ స్ట్రైకర్స్ జట్టు రన్నర్‌గా నిలిచింది. కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్, కాంగ్రెస్ నాయకుడు తిమ్మన్న, బీఆర్ఎస్ నాయకులు బంగి సుదర్శన్, తదితరులు ఉన్నారు.



గట్టు తహసీల్దార్ కార్యాలయంలో..



బల్గెరలో జెండావిష్కరణలో జెడ్పీటీసీ, సర్పంచు



గంజిపేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువకులు



క్యాంపు కార్యాలయం వద్ద జెండాను ఎగరవేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

ఘనంగా గణతంత్ర వేడుకలు

గద్వాల అర్బన్: భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తన క్యాంపు కార్యాలయం వద్ద జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయం వద్ద ఆ సమితి చైర్మన్ రంజిత్ కుమార్, ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మున్నా బాషా, టీజేఎస్ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్‌గౌడ్, ట్రైలర్, ఫోర్ వీలర్, అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరుణాకర్, జిల్లా ప్రముఖ్ అంజనేయులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద ఆ సంఘం అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, గంజిపేటలోని అంబేద్కర్ విగ్రహానికి యువత పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద జెడ్పీ సీఈఓ కాంతమ్మ, తహసీల్దార్ కార్యాలయం వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చంద్రశేఖర్, ఎంఏఎల్‌డీ డీగ్రీ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ షేక్ కలందర్ బాషా, వీరన్న, ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, పీజీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగరవేశారు.

అలంపూర్‌లో ఘనంగా జెండా పండుగ

అలంపూర్: అలంపూర్ పట్టణంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌లు జెండాను ఎగురవేశారు.

రెపరెపలాడిన మువ్వెనల జాతీయ జెండా

అలంపూర్ రూరల్: మండలంలోని గ్రామాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. బుక్కాపూర్‌లో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

రాజోళి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

గట్టు: మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ధనుంజయ్, ఎంపీడీఓ కార్యాలయంలో విజయ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నందీకర్, పీఏసీఎస్ వద్ద చైర్మన్ వెంకటేష్, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచు ధనలక్ష్మి జాతీయ పతాన్ని ఎగురవేశారు. ఎమ్మార్సీలో ఎంఈఓ కొండారెడ్డి, ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ ఓబులేష్, ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ ప్రియదర్శిని, కాలేజీలో ప్రిన్సిపాల్ శశిధర్‌రెడ్డి, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వాణి, కస్తూర్బాలో ప్రత్యేక అధికారిణి గోపీలత మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. చాగదోణలో ఎంపీపీ విజయ్‌కుమార్, బల్గెరలో బాసు శ్యామల, బోయలగూడెంలో వైస్ ఎంపీపీ సుమతి, మాచర్లలో సర్పంచు సిద్దిరామప్పలు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బాల్‌రాజు, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచు రేఖ, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ రాజేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, హైస్కూల్ వద్ద హెచ్ఎం హేమలత జాతీయ జెండాలను ఎగురవేశారు. మహిళా సమైఖ్య భవనంలో ఏపీఎమ్ మారతమ్మ, మైనార్టీ గురుకులంలో ప్రిన్సిపాల్ పద్మలత, తహసీల్దార్ కార్యాలయంలో వెంకట్రావ్ జెండాలను ఎగురవేశారు. కలుగోట్లలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ గజేందర్ రెడ్డి, కస్తూర్బాలో ప్రిన్సిపాల్ పరిమళ, పుల్లూరు గురుకులం ప్రిన్సిపాల్ దేవానందం జెండాలను ఎగురవేశారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల్లోని మండల రెవెన్యూ కార్యాలయాల్లో తహసీల్దార్లు నందిని, నరేందర్‌లు, ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాఘవ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎర్రవల్లి చౌరస్తా పీఏసీఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు రంగారెడ్డి, కేజీబీవీలో ప్రత్యేక అధికారి ఆసియాబేగం, పీఎస్‌లలో ఎస్ఐలు కృష్ణదేవా, అశోక్‌బాబులు, రైతు వేదికలలో వ్యవసాయ అధికారులు పతాక ఆవిష్కరణ చేశారు.

మల్దకల్: మండలంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద హరికృష్ణ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ రాజారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ రమేష్‌లింగం, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ కల్యాణ్‌కుమార్‌లు జెండాను ఆవిష్కరించారు.

కేటీదొడ్డి: మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో సరితరాణి, రైతువేదిక దగ్గర ఏఈఓ మహాలక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మనోరమ జెండాలను ఎగురవేశారు.

అయిజ: మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నరేష్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నిత్యానంద్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సాయిప్రకాష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షాహిదాబేగం జాతీయ జెండాను ఎగురవేశారు.

అయిజ: మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరేష్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నిత్యానంద్, ఎంపీడీఓ కార్యాలయంలో సాయిప్రకాష్, తహసీల్దార్ కార్యాలయంలో షాహిదాబేగం జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు దేశనాయకుల వేషాలను ధరించి, ర్యాలీని ర్వహించారు.

ధరూరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎండీ జబ్బార్, తహసీల్దార్ కార్యాలయం వద్ద వహీదా ఖాతున్, ఎంఆర్సీ వద్ద సురేష్, బీసీ బాలుర వసతి గృహం వద్ద వార్డెన్ నర్సింహులు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచు పద్మమ్మ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ శివానందంగౌడ్‌లు జెండా ఎగరవేశారు. వీటితో పాటు జెన్‌కో కార్యాలయం, డీఏవీ పాఠశాల వద్ద జెండా ఎగరవేశారు.

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామాలలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. పీఏసీఎస్‌లో శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో జుబెర్ మొహిన్‌ద్దీన్, ఎంఈఓ కార్యాలయంలో శివప్రసాదు, ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ రిజ్వాన్ తాన్వీర్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ, మండలంలోని ఆయా గ్రామాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతుల పంపిణీ చేశారు. విద్యార్థులు పలువురిని అలరించారు.



చిన్నారులకు నోటు బుక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే విజేయుడు

అమరుల ఆశయాల కోసం పనిచేయాలి

అలంపూర్: స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో ముందుకు సాగాలని అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు అన్నారు. శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం ఎందరో వీరులు ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాన్ని మరువకుండా, వారి బాటలోనే నడుస్తూ, వారి ఆశయాలను సాధించాలన్నారు. యువకులు, విద్యార్థులపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. చిన్నారులకు స్వీట్లు, నోటు బుక్కులు అందచేశారు. ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల ఆటపోటీల్లో గెలుపొంది బహుమతులు అందుకున్న విద్యార్థులు



అలంపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద..



అలంపూర్ పోలీస్‌స్టేషన్‌లో..



మానవపాడులో గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



బుక్కాపూర్‌లో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు



బహుమతులు అందజేస్తున్న అధికారులు



మానవపాడులో జాతీయ జెండాతో యువతులు



ఎర్రవల్లిలో జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్



కేజీబీవీలో విద్యార్థినుల నృత్యాలు



ఉండవెల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..



బోరవెల్లిలో రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా రథోత్సవం

మానవపాడు: మండలంలోని బోరవెల్లిలో శుక్రవారం ఘనంగా చెన్నకేశవస్వామి జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటాలు, నృత్యాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

అలంపూర్ వాసికి అభినందనలు



అలంపూర్ రూరల్: అలంపూర్ అంబేద్కర్ కాలనీకి చెందిన బండి రాజు కుమారుడు బండి భరత్‌కుమార్ ఎస్‌సీసీ క్యాడెట్ న్యూ ఢిల్లీలో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడంతో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు కార్యవర్గ సభ్యులు తుమ్మల రవికుమార్, ప్రజలు అభినందించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గ్రామానికి చెందిన పల్లాటి చిరాయువు దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాలలోని 13 మంది నిరుపేద విద్యార్థులను గుర్తించి వారికి కావాల్సిన దుస్తులు, నోట్‌బుక్స్ అందజేశారు.

రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

అమరచింత/ఆత్మకూర్: రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వామపక్షాల రైతుసంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ నల్ల చట్టాల రద్దు కోసం ఏడాది పాటు పోరాడిన కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్ట పరిహారం ఒక్కొక్కరికి రూ.కోటి ఇవ్వాలన్నారు. అనేక కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, రైతులు తగిన సమయంలో బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జీఎస్ గోపి, రాజన్న, రమేష్, అజయ్, వెంకటేష్, ప్రసాద్, శ్యాంసుందర్, సామేలు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న రైతు సంఘాల నాయకులు

యువకుడి అదృశ్యం

ధరూరు: మామను పలకరించేందుకు వచ్చి తిరిగి ఊరు వెళ్తానని చెప్పి వెళ్లిన యువకుడు అదృశ్యమైన ఘటన మండలంలోని బూరెడ్డిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కుర్వ సురేష్ (20) గొర్రెల కాపరిగా పని చేస్తున్నాడు. ఈ నెల 24న మండలంలోని గుడ్డెందొడ్డిలోని తన మామ కుర్వ గోవిందును పలకరించేందుకు వెళ్లాడు. తిరిగి అదే రోజు బూరెడ్డిపల్లికి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. బంధువుల ఊళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం కుర్వ గోవిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివానందం గౌడ్ తెలిపారు.

బీచుపల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి అభిషేకం, కుంకుమార్చన చేశారు. ఎర్రవల్లి చౌరస్తాలోని శివాంజనేయస్వామి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు.



కుంకుమార్చన పూజలు చేస్తున్న భక్తులు

వ్యాసరచన పోటీలో ఉత్తమ ప్రతిభ

అలంపూర్ రూరల్: తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో అలంపూర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ మౌనిక ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆమెరే డీజీపీ రవిగుప్త చేతులమీదుగా పారితోషకం అందుకున్నారు. పోలీస్ అమవీరుల దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో తృతీయ స్థానం రావడంపై ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది ఆమెను అభినందించారు.



డీజీపీ చేతులమీదుగా పారితోషకం అందుకుంటున్న ఉమెన్ పీసీ మౌనిక

తాగునీటి కోసం బోరు డ్రిల్లింగ్

వీపనగండ్ల: మండలంలోని గోవర్ధనగిరిలోని బీసీ కాలనీలో ప్రజలకు తాగు నీటిని అందించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో శుక్రవారం బోరు వేశారు. వేసవి కాలంలో కాలనీ వాసులకు తాగునీటికి ఇబ్బందులు కలగకూడదని మంత్రి సహకారంతో బోరు వేసినట్లు కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, సుధాకర్‌రెడ్డి, కుమ్మరి వెంకటస్వామి, బొలమోని వెంకటస్వామి, లక్ష్మీనరసింహ, సుబ్రహ్మణ్యం తెలిపారు.



ప్రమాదకరంగా ప్రయాణం

ధరూరు: గద్వాల–రాయచూర్ రహదారిలో నిత్యం విద్యార్థులు ఫుట్‌బోర్డ్‌పై ప్రయాణం చేస్తున్నారు. బస్సుల కొరత, మరో పక్క మహిళలకు ఉచిత సౌకర్యం కల్పించడంతో బస్సులు కిక్కిరిసి వెళ్తున్నా యి. దీనికి తోడు గద్వాల సంతరోజు విద్యార్థుల అవస్థలు అంతాఇంతా కాదు. ఆ రాయచూర్ నుంచి వచ్చే బస్సులు నందిన్నె, కేటీదొడ్డి వరకు ఫుల్ అయి వస్తుండడంతో మైలగడ్డ, అల్వలపాడు, కోతులగిద్ద, కొత్తపాలెం, జాంపల్లి గ్రామాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో రావాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సులు ఫుల్‌గా వెళ్తుండడంతో ఫుట్‌బోర్డుపై ఉన్న విద్యార్థులకు ఏ ప్రమాదం జరిగినా తల్లిదండ్రులకు కడుపుకోత మిగలనుంది. బస్సులపై ప్రయాణం సురక్షితంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.



ఆర్టీసీ బస్సుకు వేలాడుతున్న విద్యార్థులు